మండలాలకు ప్రత్యేక అధికారులు..

స్పెషలాఫీసర్లను నియమిస్తూ సర్కారు ఉత్తర్వులు జారీ

జనగామ, జూలై 3 (నమస్తే తెలంగాణ) : మండల పరిషత్‌ల పాలక వర్గాల పదవీకాలం బుధవారం ముగియడంతో ఈనెల 4 నుంచి జిల్లాలో మండల ప్రత్యేక అధికారులకు పాలన బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం స్పెషలాఫీసర్లను నియమించింది. ఈమేరకు కలెక్టర్ జిల్లాలోని 12 మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. జనగామ మండల ప్రత్యేక అధికారిగా బీ నరేంద్ర (జిల్లా మార్కెటింగ్ అధికారి), బచ్చన్నపేటకు వినోద్‌కుమార్ (జిల్లా వ్యవసాయ అధికారి), నర్మెటకు సి.శ్రీనివాస్ (డీఐఈవో), తరిగొప్పులకు బీ వెంకట్‌రెడ్డి (జిల్లా యూత్ వెల్ఫేర్ ఆఫీసర్), స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఎల్.శ్రీనివాస్ (జిల్లా ప్రణాళిక అధికారి), లింగాలఘనపురానికి కేఆర్ లత(జిల్లా ఉద్యానవనశాఖ అధికారి), రఘునాథపల్లికి వై రాజేందర్‌రెడ్డి (జిల్లా సహకార అధికారి), చిల్పూరుకు విజయ్‌కుమార్(ఏడీ మైన్స్), జఫర్‌గడ్‌కు ఎస్ఎల్.మనోహర్ (ఏడీవీ అండ్ హెచ్‌వో), పాలకుర్తికి మొగులప్ప (డీఆర్‌డీవో), కొడకండ్లకు చౌడేశ్వరీ (ఏడీ హైడ్లూమ్స్), దేవరుప్పుల మండల ప్రత్యేక అధికారిగా కే రాము (జిల్లా విద్యాశాఖ అధికారి)ను నియమిస్తూ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు.

రైతుల అభిప్రాయం మేరకే పంట సాయం

అవగాహన సదస్సుల్లో జిల్లా అధికారులు

లింగాలఘనపురం/పాలకుర్తి, జూలై 3 : రైతుల అభిప్రాయాల మేరకే పంట సాయం అందిస్తామని సహకార శాఖ జిల్లా అధికారి రాజేందర్‌రెడ్డి, డీఏవో వినోద్ కుమార్ అన్నారు. బుధవారం లింగలఘనపురం మండలం సిరిపురం, బండ్లగూడెం, పాలకుర్తి మండల కేంద్రంతోపాటు ఎల్లరాయిని తొర్రూరులో నిర్వహించిన రైతు అవగాహన సదస్సుల్లో వారు మాట్లాడారు. పంటలు సాగు చేసే రైతులకే రైతుభరోసా అమలు చేయాలని ఈ సందర్భంగా పలువురు రైతులు తెలిపారు. 10 ఎకరాలలోపు ఉన్న వారికే అమలు చేయాలని మరికొందరు కోరారు. పాలకుర్తిలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, ఏఈవో అజ్మీరా పరశురాంనాయక్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్తినేని వెంకటేశ్, లక్ష్మీ ,ప్రవళిక, రాధిక, కీర్తి పాల్గొన్నారు

ఏవోను నిలదీసిన రైతులు..

రైతులకు సమాచారం ఇవ్వడంలో ఏవో వెంకటేశ్వర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని లింగాలఘనపురం మండలం సిరిపురం రైతులు నిలదీశారు. మట్టి నమూనాలు సేకరించడంలేదని, ఈ సీజన్‌లో పంటల సాగుపై సూచనలు ఇవ్వడంలేదని మాణిక్యాపురానికి చెంది నర్ర సుదర్శన్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ కార్యక్రమాల్లో సొసైటీ చైర్మన్ బీ ఉపేందర్, వైస్ చైర్మన్ సీహెచ్ విజయ్‌భాస్కర్, సీఈవోలు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, మబ్బు మల్లేశం, మురళీరమణ, ఏలె మూర్తి, తాటిపాముల రమేశ్, మద్దూరి రమేశ్, అబ్బయ్య, ఏఈవోలు సౌజన్య, అపూర్వ, శ్రీనివాస్, స్పందన, వెంకట్‌రెడ్డి, కేమిడి వెంకటేశ్, వీరసాయిమల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా 'డబుల్' ఇళ్లలో ఉండొద్దు

డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో ఉంటున్న వారితో మాట్లాడుతున్న తహసీల్దార్

పాలకుర్తి, జూలై 3: మండలంలోని గూడూరులో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో అనధికారికంగా ఉంటున్న వారు తక్షణమే ఖాళీ చేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం సీఐ మహేందర్‌రెడ్డి, సిబ్బందితో కలిసి ఆయన సందర్శించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇళ్లలో ఉండడం నేరమని, తక్షణమే ఖాళీ చేయాలని కోరారు. లేదంటే కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సై సాయి ప్రసన్నకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్లక్ష్యపు అధికారులకు షోకాజ్ నోటీసులు

జనగామ, జూలై 3 (నమస్తే తెలంగాణ) : ప్రజావాణి కార్యక్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన జిల్లాస్థాయి అధికారులకు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం షోకాజ్ నోటీసులు జారీచేశారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించకుండా సెల్ ఫోన్లలో నిమగ్నం కావడం, ఫిర్యాదులను పరిష్కరించకుండా జాప్యం చేసిన వారిపై కలెక్టర్ కొరడా ఝుళిపించారు. ప్రజావాణిలో యంత్రాంగం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.

NTW-318953

CHANGE OF NAME

★I, **BINGI BHAGYALAKSHMI** (Old Name), W/O. GUNDU KAMESHWAR, R/O. H.No. 11-23-250, L.B.Nagar, Adarsha Veedhi, Warangal. That have changed my name as **GUNDU BHAGYALAXMI** (New Name), W/O. GUNDU KAMESHWAR.

NTW-0405

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ॥ తరి పొలము, 10ఎ॥ రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం॥, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908

NTW-323325

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908

NTW-323326

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.

NT-325755

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565



నర్మెట : ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



జనగామ ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

బీఆర్ఎస్‌తోనే ప్రజాప్రతినిధులకు గుర్తింపు

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- నర్మెట, జనగామ మండలాల్లో ప్రజాప్రతినిధులకు సన్మానం

నర్మెట, జూలై 3 : బీఆర్ఎస్ పాలనలోనే ప్రజాప్రతినిధులకు తగిన గుర్తింపు లభించిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ సభ్యుల పదవీకాలం ముగుస్తున్న తరుణంలో బుధవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ సారథ్యంలో గ్రామాలకు సంపూర్ణమైన నిధులు అందాయన్నారు. పల్లెల అభివృద్ధే ధ్యేయంగా పాలన అందిందన్నారు.. తమ హయాంలోనే వైకుంఠధామాలు, రైతువేదికలు, నర్సరీల నిర్మాణాలు జరిగాయని గుర్తు చేశారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని ఆయన తెలిపారు.. నర్మెట ఎంపీపీగా తేజావత్ గోవర్ధన్ చిన్న వయస్సులోనే మంచి పేరు సంపాదించారని అన్నారు. రాజకీయాల్లో నిబద్ధతతో పని చేస్తే గుర్తింపు లభిస్తుందని అన్నారు. అనంతరం ఎంపీపీ గోవర్ధన్, జడ్పీటీసీ శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, ఎంపీటీసీలు కల్యాణం మురళి, ముక్కెర యాదమ్మ, బానోత్ లలిత, ఎర్రుల చైతన్య, లింగాల లక్ష్మీని ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే పల్లా మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరవింద్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ పెద్ది రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, మాజీ మండల అధ్యక్షుడు నీరేటి సుధాకర్, మాజీ సర్పంచ్‌లు నర్ర వెంకటరమణారెడ్డి, బానోత్ శంకర్‌నాయక్, రామిని శివరాజ్, ప్రతాప్, జయరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా..

జనగామ రూరల్ : గత ఐదేళ్లు ప్రజల కోసం గ్రామాల్లో సేవలందించిన ప్రజాప్రతినిధుల సేవలు మరువలేనివని, ఈ నేపథ్యంలో ప్రజలతోపాటు మీ అందరికీ అందుబాటులో ఉండి సహకరిస్తానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం జనగామ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇటీవల మరణించిన ఎంపీటీసీ బండ లక్ష్మికి నివాళి అర్పించారు. అనంతరం ఎంపీటీసీలను సత్కరించారు. అధికారులు తమ శాఖల పరిధిలో నిర్వహించిన అభివృద్ధి పనులను సభకు వివరించారు. పెంబర్తి ఎంపీటీసీ మూల రవి విద్యుత్ శాఖ తమ నివేదికను చదువుతున్న క్రమంలో కంబాలకుంట నుంచి మంగోళ్ల గడ్డకు వీధిలైట్లు ఏర్పాటుకు లైన్ వేయాలని కోరారు. రైతుల పొలాల్లో విద్యుత్ వైర్లు వేలాడుతున్నందున సరిచేయాలని కోరారు. ఓబుల్ కేశ్వాపూర్‌కు మిషన్‌భగీరథ నీరు రావడం లేదని ఎంపీటీసీ కొమ్ము సుజాత తెలిపారు. గొర్రెల యూనిట్ కోసం డీడీలు కట్టిన వారికి తిరిగి డబ్బులు చెల్లించడం కోసం దరఖాస్తు చేసుకోవాలని పశువైద్యుడు తెలిపారు. గతంలో ముదిరాజులకు చేప పిల్లలను పంపిణి చేశామని, ఈ సారి సర్కారు నుంచి ఆదేశాలు రాలేదని ఆ శాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల కళింగరాజు, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్ కుమార్, మండల ప్రత్యేక అధికారి నరేందర్, జడ్పీటీసీ దీపిక, ఎంపీటీసీలు మైల రవి, కొమ్ము సుజాత, పద్మ, స్వరూప, కోఆప్షన్ సభ్యుడు అమృతం, మండల వైద్యాధికారి ఉల్లెంగుల ప్రవీణ్, విద్యుత్ ఏఈలు కనకయ్య, సతీశ్, మీషన్ భగీరథ ఏఈలు ప్రేమలత, వేణుగోపాల్, అధికారులు ప్రేమ్, రాజు, శ్రీనివాస్, ఇందిర, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి

ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి

లింగాలఘనపురం : బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయని, ఇందుకోసం తనవంతు కృషి చేశానని ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాలులో బుధవారం జరిగిన ఎంపీటీసీల వీడ్కోలు సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. తాను రాజకీయాల్లోకి కొత్తగా వచ్చినా నెల్లుట్లకే పరిమితం గాకుండా గత సీఎం కేసీఆర్ చేపట్టిన వివిధ అభివృద్ధి పథకాలతో ప్రతి గ్రామంలో పలుమార్లు పర్యటించానన్నారు. ఎంపీటీసీల నిధులు, విధులపై ఇప్పటి వరకూ ఎలాంటి స్పష్టతలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేర్పులు చేయాలని ఆమె కోరారు. ప్రజాప్రతినిధికి వీడ్కోలు లేదని, నిరంతరం ప్రజాసేవకు అంకితం కావాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జయశ్రీఉపేందర్‌రెడి

మండల సమావేశాల్లో చాయ తాగడం.. బిస్కెట్లు తినడానికే పరిమితమయ్యామని సిరిపురం ఎంపీటీసీలు బర్ల మాధవి, మార్పు కృష్ణవేణి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఐదేళ్లూ అలానే గడిచిపోయాయన్నారు. ఈ సమావేశంలో స్పెషలాఫీసర్ లత, తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, ఎంపీవో మల్లికార్జున్, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు జిల్లాలో విద్యాసంస్థల బంద్

జనగామ, జూలై 3 (నమస్తే తెలంగాణ) : నీట్ పరీక్షల పేపర్ లీకేజీకి కారణమైన దోషులను శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ గురువారం దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ ప్రకటించింది. ఇందులో భాగంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్యూఐ సంఘాల బాధ్యులు యూనస్, యాకన్న, జానీ బుధవారం జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రమేయంతోనే నీట్ పరీక్షా పత్రాలు లీకయ్యాయని ఆరోపించారు. కార్యక్రమంలో నీల మహేశ్, అఖిల్, మహ్మద్ రియాజ్, రాము తదితరులు పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

రెసిడెన్షియల్ పాఠశాలకు స్థల పరిశీలన

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 3 : మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం ఆర్డీవో డీఎస్ వెంకన్నతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి భూమి కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించడంతో స్టేషన్ ఘన్‌పూర్ శివారు తలకాయల గుట్ట వద్ద 979 సర్వే నంబరులో, శివునిపల్లిలోని సర్వేనంబరు 46లో ప్రభుత్వ భూములను కలెక్టర్ పరిశీలించారు. ఈ భూముల్లో పాఠశాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని ఆర్డీవోను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయకుమార్, సర్వేయర్ నరేశ్, ఆర్ఐ రవీందర్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్లను, బాలికల హైస్కూల్‌ను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తనిఖీ చేశారు. పిల్లలకు అందించే బాలమృతం, కోడిగుడ్లను పరిశీలించారు. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి తింటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ టీచర్లు మారెడుపాక రాణి, గాదె సునీతకు ఆయన పలు సూచనలు చేశారు.

డీఐఈవోగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

జనగామ (నమస్తే తెలంగాణ) : జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారిగా నియమితులైన ఎస్.శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని డీఐఈవో కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులను ఆయన కలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

నేడు మాజీ మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు

దేవరుప్పుల/కొడకండ్ల, జూలై 3: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను గురువారం దేవరుప్పుల, కొడకండ్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పార్టీ మండలాల అధ్యక్షులు తీగల దయాకర్, సిందె రామోజీ తెలిపారు. బుధవారం వారు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడారు. ఎర్రబెల్లి జన్మదినం సందర్భంగా మండలాల్లో అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాసంక్షేమానికి కృషి చేస్తేనే గుర్తింపు

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ఎంపీపీ, ఎంపీటీసీలతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, జూలై 3 : ఎన్నికలప్పుడే పార్టీలని, ప్రజాప్రతినిధిగాఎన్నికైన తర్వాత పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమానికి కృషి చేస్తేనే గుర్తింపు వస్తుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, కోఆప్షన్ సభ్యులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రజాప్రతినిధులందరికీ ఎమ్మెల్యే పల్లా శాలువాలు కప్పి సన్మానించారు. రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజల కోసం పని చేసే నాయకుడికి భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రజలకు సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నానని, ఇందుకు ఏ రాజకీయ పార్టీ అనే బేదాభిప్రాయం లేవన్నారు. నియోజకవర్గ ప్రజలకు వచ్చే నాలుగున్నరేళ్లు ఉచితంగా వైద్య సేవలు అందిస్తానన్నారు. ఎంపీపీగా నాగజ్యోతి, జడ్పీటీసీ, జడ్పీ వైస్ చైర్‌పర్సన్, జడ్పీ చైర్‌పర్సన్‌గా గిరబోయిన భాగ్యలక్ష్మి జిల్లాకు అందించిన సేవలు మరువలేనివని ఆయన పేర్కొన్నారు. ఎంపీపీ నాగజ్యోతి మాట్లాడుతూ ఐదేళ్లు మండల అభివృద్ధికి తనవంతు కృషి చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, ఎంపీటీసీలు మసూద్, లతాశ్రీ, నర్సమ్మ, లలిత, అరుణ, సక్కుబాయి, కనకయ్య, వేణుగోపాల్, నీల శైలజా, ఆయా పార్టీల నాయకులు బావండ్ల కృష్ణంరాజు, ఇర్రి రమణారెడ్డి, చంద్రారెడ్డి, నూకల బాల్‌రెడ్డి, జంగిటి విద్యానాథ్, దిడ్డిగ రమేశ్, నల్లగోని బాలకిషన్‌గౌడ్, ఎల్లయ్య, షబ్బీర్, తిరుపతిగౌడ్, నర్సిరెడ్డి, రమేశ్, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, కోనేటి స్వామి, సిద్దిరాంరెడ్డి, ఐలయ్య, భాస్కర్, మహిపాల్‌రెడ్డి, కర్రె నరేశ్, బుచ్చిరాజు, బ్రహ్మం, బాబుగౌడ్, క్రాంతి, గౌస్, రాజయ్య, శ్రీనివాస్, హరీశ్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు జవాబుదారీతనంతో ఉండాలి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎంపీటీసీలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గడ్, జూలై 3 : ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం స్టేషన్ ఘన్‌పూర్, జఫర్‌గడ్ మండల కేంద్రాల్లో ఎంపీపీలు కందుల రేఖా గట్టయ్య, రడపాక సుదర్శన్ అధ్యక్షతన ఎంపీటీసీల పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు సమావేశాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రజాప్రతినిధులను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీలకు ప్రత్యేక నిధులు లేకపోవడంతో ఆశించిన మేరకు అభివృద్ధి పనులు చేయలేకపోయారని తెలిపారు. ఐదెంచల వ్యవస్థకు బదులు, మూడెంచల వ్యవస్థ ఉంటేనే బాగుంటుందని, ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జఫర్‌గడ్ మండలంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, త్వరలోనే వీటిని మరమ్మతు చేయిస్తానన్నారు. మండల కేంద్రం లో రూ.3 కోట్లతో ఎంపీడీవో కార్యాలయ భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. అధికారులు నిజాయితీగా పనిచేయాలని, సాధ్యం కానివారు మరోచోటుకు వెళ్లవచ్చన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో ఉమాదేవి, తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు, ఎంపీవో సుధీర్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రమేశ్, ఎంపీటీసీలు బూర్ల లతాశంకర్, గన్ను నర్సింహులు, మునిగెల రాజు, రజాక్, ధయాకర్ పాల్గొన్నారు. జఫర్‌గడ్‌లో నిర్వహించిన సమావేశంలో జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, ఎంపీడీవో సుమన్, తహసీల్దార్ ఆంజనేయులు, మండల స్పెషలాఫీసర్ మనోహర్, డీటీ హరిప్రసాద్, ఆర్ఐ అనిల్‌బాబు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని 102 మంది లబ్ధిదారులకు రూ.కోటి 2 లక్షల 11 వేల విలువైన చెక్కులను, జఫర్‌గడ్ మండలంలో 101 మంది లబ్ధిదారులకు రూ.1,01,11,716 విలువైన చెక్కులను ఎమ్మెల్యే కడియం పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్‌లో రూ.1.37లక్షల విలువైన చెక్కులను అందించారు.

కేసీఆర్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి

ఎంపీపీ బస్వ సావిత్రి, జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి

ప్రజాప్రతినిధులకు జరిగిన సన్మానంలో అధికారులు, ఉద్యోగులు

దేవరుప్పుల, జూలై 3: ఉద్యమ నేత కేసీఆర్ పాలనలోనే మండలాన్ని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిపామని ఎంపీపీ బస్వ సావిత్రి, జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక అక్షర గార్డెన్‌లో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ఎంపీడీవో లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఐదేళ్ల పాలనలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో మండలంలో వందలాది కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేశామన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, పల్లెప్రగతి పనులు, చెక్‌డ్యాముల నిర్మాణం, దేవరుప్పుల– పాలకుర్తి, గూడూరు– ధర్మాపురం, సింగరాజుపల్లి– జీడికల్ రూట్లలో డబుల్ రోడ్ల పనులు పూర్తి చేశామన్నారు. దేవరుప్పులలో నాలుగు లైన్ల రోడ్డు చరిత్రలో నిలుస్తుందన్నారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాయని తెలిపారు. అనంతరం ప్రజాప్రతినిధులు ఎంపీడీవో లక్ష్మీనారాయణ నేతృత్వంలో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. మరోవైపు బీఆర్ఎస్ నాయకులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్ రెడ్డి, ఎంపీటీసీలు గొడుగు సుజాత, తోటకూరి రేణుక, దుబ్బాక కవిత, గుగులోత్ ఆశాజ్యోతి, దామెర రమ, పానుగంటి గిరి, లావుడ్యా ఉపేందర్, మహ్మద్ జాకీర్, బానోత్ యాకూనాయక్, కోప్షన్ సభ్యుడు మదార్‌పాషా, ఎంపీవో సురేష్‌కుమార్, సూపరింటెండెంట్ ఉమామహేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ ఎరుకల మల్లేష్, ఏపీవో శ్రీనివాస్, ఏపీఎం వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు నర్సింహారెడ్డి, రాంసింగ్, కొల్లూరు సోమయ్య, కోతి ప్రవీణ్, సాయిలు, జలేందర్‌రెడ్డి, కుతాటి నర్సింహులు పాల్గొన్నారు

కొడకండ్లలో..

కొడకండ్ల : మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీటీసీలు, జడ్పీటీసీ, ఎంపీపీని అధికారులు సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ధరావత్ జ్యోతి, ఎంపీటీసీల సేవలను పలువురు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, టీఎస్ ఈజీసీ సభ్యుడు అందె యాకయ్య, తహసీల్దార్ అంజయ్య, ఎంపీడీవో నాగశేషాద్రిసూరి, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో సోలార్ లైట్లు ప్రారంభం

మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఎంపీపీ నిధులతో ఏ